## నవ సమాజానికి

# నిర్మాతలు గురువులే

### పూర్వ విద్యార్థుల సభలో ప్రముఖ పల్మనాలజిస్ట్ డా.వరికూటి సుబ్బారావు



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

నవ సమాజ నిర్మాణంలో గురువులే కీలక సూత్రదారులనీ, దేశానికి ఉత్తమ పౌరసమాజాన్ని అందించే గురుతర బాధ్యత ఒక్క గురువులపైనే ఉందని ప్రముఖ పల్మనాలజిస్టు, ఖమ్మంలోని మోర్తాల వెంకటరెడ్డి కాంప్లెక్స్‌లోని శ్రీ లక్ష్మీ మాధవ చెస్ట్, న్యూరో, జనరల్ హాస్పిటల్ వైద్యులు డా.వరికూటి సుబ్బారావు అన్నారు. మధిరలోని తేళ్ల వసంతయ్య స్మారక ప్రభుత్వోన్నత పాఠశాలలో 45వ వార్షికోత్సవ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మధిర శాసనసభ్యులు మల్లు భట్టివిక్రమార్క సతీమణి మల్లు నందిని తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా.వరికూటి సుబ్బారావు మాట్లాడుతూ.. గురు బ్రహ్మ, గురు విష్ణు, గురుదేవో మహేశ్వర: గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమ: అంటే గురువే బ్రహ్మ, విష్ణువు, సాక్షాత్తూ పరబ్రహ్మగా మన కండ్ల ముందు కదలాడే దేవుళ్లుగా మనం భావించాలన్నారు. ఎందుకంటే తల్లిదండ్రుల తర్వాత సమాజంలో గురువుదే అత్యంత ప్రధానమైన స్థానమని అన్నారు. అక్షరాలు దిద్దించే అమ్మే మన గురువనీ, నడక నేర్పి నడత దిద్దే నాన్నే గురువనీ, అమ్మానాన్నల తత్వం

## నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో

# పొంగులేటి పర్యటన



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శుక్రవారం పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా పాలేరు, ఖమ్మం, కొత్తగూడెం నియోజక వర్గాల్లోని పలు మండలాలను సందర్శిస్తా నన్నారు. ఆయా ప్రాంతాల్లో జరిగే శుభకార్యక్రమాలకు హాజరు కావడంతో పాటు పలు బాధిత కుటుంబాలను పరామర్శిస్తారని తెలిపారు. కావున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## హెచ్.సి.యు విద్యార్థి సంఘం ఎన్నికల్లో

**కెరటం న్యూస్ స్పెషల్**

# ఎస్ఎఫ్ఐ ప్యానల్ ఘన విజయం




**హెచ్ సీయూ నుండి వనం నాగయ్య, కెరటం న్యూస్**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ - ఎఎస్ఎ -డిఎస్యు (ఎస్ ఎఫ్ ఐ, ఏఎస్ ఏ, డిఎస్ యూ) కూటమి ఎబివిపి - ఓబిసిఎఫ్-ఎస్.ఎల్.వి.డి( ఏబీవీపీ-ఓబీసీఎఫ్- ఎస్ ఎల్ వీ డీ) కూటమిపై ఘన విజయం సాధించింది. ఈ విజయంతో విశ్వవిద్యాలయాలలో మత రాజకీయాలకు స్థానం లేదని విద్యార్థులు నిరుపించారు. నూతన విద్యావిధానం పేరుతో విద్యా కేంద్రీకరణ, కార్పోరేటీకరణ, యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తి, ఫెలోషిప్ నిలుపుదల, జాతీయ స్థాయిలో ఎంట్రన్స్ పరీక్షలకు సియుఇటి(సీయూఈటీ) లాంటి విధానాలు గురించి విద్యార్థి సంఘం ఎన్నికల్లో ప్రధానంగా విద్యార్థులో ఎస్ఎఫ్ఐ కూటమి చర్చించారు. గత ఎన్నికల్లో ఇదే కూటమితో ఎస్ఎఫ్ఐ ముఖ్య భూమిక పోషించి విజయం సాధించిన ఎస్ఎఫ్ఐ, వరుసగా రెండవ సారి విజయం సాధించింది. మొత్తం 5133 ఓట్లకు 3925 ఓట్లు పోలవ్వగా ప్రెసిడెంట్ గా ప్రజ్వల్ (ఎస్ ఎఫ్ ఐ కూటమి) -1838 ఓట్లు ఎబివిపి కూటమి పత్యర్థి(బాలకృష్ణ) పై 588 ఓట్ల మెజారిటీ తో గెలుపోందాడు. జనరల్ సెక్రటరీగా ఎస్ ఎఫ్ ఐ కూటమి నుండి పోటి చేసిన కృప మరియా జార్జ్ కు ( 2076 ఓట్లు సాధించి) తన ప్రత్యర్థి సాక్షి(ఎబివిపి) 892 ఓట్ల మెజార్టీ తో గెలుపోందింది. వైస్ ప్రెసిడెంట్ గా ఎస్ ఎఫ్ ఐ కూటమి నుండి పృథ్వీ సాయి (ఏఎస్ ఏ) 1861 ఓట్లు సాధించి తన ప్రత్యర్థి (శాంతి ముజుందార్- ఎబివిపి కూటమి ) పై 708 ఓట్ల మెజార్టీ తో గెలుపోందాడు. జాయింట్ సెక్రటరీగా ఎస్ ఎఫ్ ఐ కూటమి నుండి కత్తి గణేష్ ( ఏఎస్ ఏ) 1578 ఓట్లు సాధించి తన ప్రత్యర్థి కపిల్ దేవ్ నాయక్(ఎబివిపి కూటమి) పై 567 ఓట్లతో గెలుపోందాడు. కల్చరల్ సెక్రటరీగా ఎస్ ఎఫ్ ఐ కూటమి నుండి ఎస్ ఎఫ్ ఐ అభ్యర్థి లిఖిత్ కుమార్ ( 1789 ఓట్లు) సాధించి తన ప్రత్యర్థి (రీతాంజలి పాత్ర ఎబివిపి కూటమి) పై 471 ఓట్లతో గెలుపోందాడు. స్పోర్ట్స్ సెక్రటరీగా సిహెచ్ జయరాజ్(డీఎస్ యూ) ఎస్ ఎఫ్ ఐ కూటమి నుండి తన ప్రత్యర్థి (అఖిల్ ఎబివిపి కూటమి) పై 1544 ఓట్లు సాధించి 177 ఓట్ల మెజార్టీ తో గెలుపోందాడు. జిఎస్ క్యాస్ (ఇంటిగ్రేటెడ్)లో ఎస్ ఎఫ్ ఐ కూటమి నుండి షిఫా మింజ్ ఎబివిపి అభ్యర్థి 126 ఓట్లతో విజయం సాధించింది. జిఎస్ క్యాస్ ( పిజీ) ఎస్ ఎఫ్ ఐ కూటమి నుండి హృతిక్ లక్ష్మణ్ లలన్ తన ప్రత్యర్థి పై 235 ఓట్ల మెజారిటీ సాధించి గెలుపోందింది. జిఎస్ క్యాస్ (రిసెర్చ్) లో ఎస్.ఎస్.సుబాషిని ఎస్ ఎఫ్ ఐ అభ్యర్థి తన ప్రత్యర్థిపై 213 ఓట్ల మెజార్టీ తో గెలుపోందింది. ఎస్ ఎఫ్ ఐ కూటమిని గెలిపించిన హెచ్ సీయూ విద్యార్థి లోకానికి ఎస్ ఎఫ్ ఐ హెచ్ సీయూ కమిటీ, తెలంగాణ రాష్ట్ర కమిటీ ధన్యవాదములు తెలుపుతుంది.

